DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, నవంబర్ 20, 2025

# పరివర్తనా కేంద్రాలుగా జైళ్లు

- ఖైదీల నైపుణ్యాభివృద్ధికి 'వేస్ట్ టు వెల్త్'
- భద్రాచలంలో 'అగర్‌బత్తి తయారీ యూనిట్' ప్రారంభం
- ఖైదీలు సమాజంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారాలి
- రాష్ట్ర జైళ్లశాఖ డీజీ స్వాతి మిశ్రా




2 లో



# అందాల సీతాకోక చిలుకలు

- తాడ్వాయి, లక్నవరంలో 80 రకాల జాతులు
- ఏకోటూరిజంలో ఎన్నెన్నో అద్భుతాలు, చిత్రమైన విచిత్రాలు
- కొత్తరకమైన జీవ వైవిద్యజాతులు నివాసం
- 13 రాష్ట్రాల వైల్డ్ లైఫ్ ప్రతినిధుల సర్వేలో వెల్లడి

7 లో

ఏజెన్సీల అడవుల్లో విహరీస్తున్న సీతాకోక చిలుకలు ఎంతోవైవిద్యాన్ని చూపుతున్నాయి., లక్నవరం, అడవుల్లో సీతాకోక చిలుకలు సుమారు 80 జాతులు ఉంటాయి.. అటవీ శాఖకు చెందిన 13 రాష్ట్రాలకు చెందిన వైల్డ్ లైఫ్ విభాగం ఇక్కడ అడవులను సందర్శించి పరిశోధనలు చేశారు. సుమారు వారం రోజుల పాటు నిర్వహించిన పరీశోధనలో లక్నవరం ఏరియాలో పది బీట్లును సందర్శించారు. అదే విధంగా తాడ్వాయి అడవుల్లో మేడారం, జలగలంచ, మొండ్యాలతోగు, చింతల మొరీ, ఊరట్టం కొంగ్రేటి వాగు, కొండపర్తి, కామారం అడవులు, దామెరవాయి సూరగొండయ్య గుట్ట అడవులు,,చెట్లపై విహరిస్తున్న ఈ సీతాకోకచిలకలు ఆకులపై వాలడం ప్రకృతిలో లభించిన ఆహారాన్ని తేనెరూపంలో ఆకులపై వదలడం, ఇందులో 80 రకాల జాతులు వాటిజీవన విధానంలో వైవిద్యాన్ని చూపుతున్నాయని తెలిపారు, వైల్డ్ లేఫ్ ప్రతినిది చిత్రశంఖర్ ఆద్వర్యంలో ఎనిమీది బృందాలు అడవిలో పర్యటించారు

-ఏటూరునాగాగారం క్రైం బ్యూరో, ( డిడి9వార్త)

సారలమ్మ గుడి సన్నిధిలో

# సమస్యలపై నిర్లక్ష్యమెందుకు?

- పిచ్చిమొక్కలలో అధ్వానంగా విడిది గృహం
- పనికి రాకుండా పాడైనమరుగు దొడ్లు
- ఉరుస్తున్న సారలమ్మ ఆలయంపై పట్టింపేది?



4 లో



# హ్యాట్సాఫ్ ఫైర్ ఆఫీసర్

- ములుగు జిల్లా ఫైర్ అధికారి సాహసోపేతం
- కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సైక్లింగ్
- 16 రోజుల కాలంలో 4000 కిలోమీటర్లు
- జాతీయ ఐక్యత రాగం కోసమే సైక్లింగ్
- నాకు ఎంతో గర్వంగా ఉంది
- ములుగు జిల్లా ఫైర్ అధికారి నాగరాజు

కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ 16 రోజుల లో పూర్తి చేసి వస్తున్న మన వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు, రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్ వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరు కున్నారు.ఆసియా లో అతి కష్టమైన మరియు పెద్దది ఈ సైక్లింగ్ రూట్.

- డీడీ9 వార్త, ములుగు బ్యూరో

3 లో



5 లో

# మోక్షం ఎప్పుడో!

- అశ్వాపురం మండలంలో ఆర్ అండ్ బి రోడ్డుపై దుమ్ము , దూలి తీవ్రం వాహనదారుల ఫైర్..
- రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనుల మోక్షం ఎప్పుడు.. ప్రజలు ఆవేదన



# వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మాస్ క్లీనింగ్ డ్రైవ్

**పెద్దపెల్లి, నవంబర్ 19(డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకుని గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుట ఉన్న ప్రజా మరుగుదొడ్ల వద్ద బుధవారం మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, అసిస్టెంట్లు, సానిటరీ జవాన్లు, ఎకో వారియర్స్ ప్రతినిధి కరుణాకర్ తదితరులు పాల్గొని శ్రమదానం చేశారు. మరుగుదొడ్ల లోపలి, బాహ్య ప్రదేశాలను పూర్తిగా శుభ్రపరిచి పరిశుభ్రతకు ప్రాధాన్యం చాటారు.

# అర్ధరాత్రి 46 హిందూ దేవాలయాల కూల్చివేతపై ఆగ్రహం

- **కూల్చిన చోటే మైసమ్మ గుడి పునర్నిర్మించిన ఆటో యూనియన్**

**పెద్దపెల్లి, నవంబర్ 19(డిడి9 వార్త):**

రామగుండం నగరంలో రోడ్డు విస్తరణ పేరుతో అధికారులు అర్ధరాత్రి 46 మైసమ్మ-పోచమ్మ గుళ్లను కూల్చి వేయడంతో హిందూ సమాజంలో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు నిరసనలు జరిగినా, ఇప్పటికీ బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విచారకరమని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి విమర్శించారు. జీఎం కాలనీ



ఆటో స్టాండ్ వద్ద కూల్చివేసిన మైసమ్మ గుడిని ఆటో యూనియన్ నాయకులు, భక్తులు స్వచ్ఛందంగా తిరిగి నిర్మించారు. బుధవారం ఆలయంలో పూజా కార్యక్రమాలు, పునఃప్రతిష్టాపన నిర్వహించారు.

**ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...**

దేవాలయాల కూల్చివేత హిందూ భావాలపై దాడి. భక్తుల విశ్వాసం ఎవరూ కూల్చలేరు అని తీవ్రంగా ఖండించారు. కూల్చిన చోటే ఆలయాలను తిరిగి నిర్మించిన ఆటో యూనియన్ నాయకుల సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తుల హక్కులను కాపాడేందుకు బీజేపీ పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భూమయ్య, గట్టయ్య, చిందాం భాస్కర్, రమేష్, మచ్చ విశ్వాస్, బండారి శ్యామ్, ఓంకర్ భరత్, గంగరాజు, కొమురవెల్లి విశ్వనాథ్, పుట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఏటూర్ నాగారం నవంబర్ 19 (డిడి9 వార్త)**

ఏటూరునాగారం మండలంలోని దొడ్ల గ్రామంలో ఉండబడిన సారలమ్మను, మల్యాలలో సమ్మక్క ను కొండాయి గ్రామంలో గోవిందరాజులను, నాగులమ్మ వన దేవతలను బుధవారం దర్శించుకోనీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత మినీ జాతరలో మంత్రి సీతక్క దేవుడి గుడికి వెళ్ళుటకు సి సి రోడ్, గుడి నిర్మాణం, గుడి కాంపౌండ్ వాల్ ,గుడి లోపల ఫ్లోరింగ్, టైల్స్ వేయించడం జరిగింది.అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం వాటర్ సదుపాయం ఏర్పాటు చేశారు.మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది.మేడారం జాతర పనులు ఏ ఆటంకం లేకుండా జరగాలని దేవతలను మొక్కుకున్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు దబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్,తాగూర్,తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరివర్తనా కేంద్రాలుగా జైళ్లు

- **ఖైదీల నైపుణ్యాభివృద్ధికి 'వేస్ట్ టు వెల్త్'**
- **భద్రాచలంలో 'అగర్‌బత్తి తయారీ యూనిట్' ప్రారంభం**
- **ఖైదీలు సమాజంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారాలి**
- **రాష్ట్ర జైళ్లశాఖ డీజీ స్వాతి మిశ్రా**

**భద్రాచలం, నవంబర్ 19 డిడి 9 వార్త**

జైళ్లల్లో ఖైదీల నిర్బంధమే కాకుండా వారి పరివర్తన, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించి వారు కొత్త ఆశలతో సమాజంలోకి వచ్చేందుకు కృషి చేసేవే జైళ్లని రాష్ట్ర జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యమిశ్రా అన్నారు. భద్రాచలంలో బుధవారం ప్రత్యేక సబ్‌జైల్లో నూతనంగా ఏర్పాటు చేసిన




కొత్త అగర్‌బత్తి తయారీ యూనిట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర భద్రాచల దేవస్థానంలో ప్రతిరోజూ సమర్పించే పుష్పాలను సేకరించి, వాటిని బొగ్గు లేకుండా పర్యావరణహిత అగరుబత్తులుగా మార్చడం ఈ యూనిట్ ప్రత్యేకతన్నారు. దేవాలయ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతో పాటు ఖైదీలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించేందుకు ఈ నమూనా దోహదం చేస్తుందని ఆమె వివరించారు. దేవాలయాల్లో విస్తారంగా ఏర్పడే పుష్ప వ్యర్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే వేస్ట్ టు వెల్త్ కార్యక్రమం కింద ఖైదీలకు నైపుణ్యాలు నేర్పుతూ స్వీయ అభివృద్ధికి దారితీయగల మార్గమని వివరించారు. ఖైదీలు సమాజంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారేందుకు అవసరమైన శిక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే జైళ్లశాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. భద్రాచలంలో ఈ పర్యావరణహిత యూనిట్ ను ఏర్పాటు చేసిన సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి స్థిరమైన పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కరీంనగర్‌లో ఈ యూనిట్ పని చేస్తోందని, ఈ యూనిట్ ద్వారా ఖైదీలలో క్రమశిక్షణ, పనిపై బాధ్యత, ప్రవర్తనలో సానుకూల మార్పులు స్పష్టంగా కనిపించాయి. భద్రాచలం యూనిట్ కూడా ఇదే నమూనాను అనుసరిస్తూ, ఖైదీలకు శ్రద్ధతో కూడిన శిక్షణ, నిరంతర పని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రిఫార్మేషన్, రిహాబిలిటేషన్, రీసోషలైజేషన్ అనే మూడు ముఖ్య స్తంభాలను మరింత బలోపేతం చేయడమే ఈ యూనిట్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, జైళ్లశాఖ ఐజీ మురళీబాబు, డీఐజీ ఎ.శ్రీధర్, జిల్లా జైళ్లశాఖ అధికారి శ్రీధర్, భద్రాచలం సబ్‌జైలు సూపరింటెండెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

# వేగవంతంగా కొనసాగుతున్న కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులు

- **కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఏటూర్ నాగారం నవంబర్ 19 (డిడి9 వార్త)**

మండలంలోనీ కొండాయి గ్రామంలో 16 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,నాణ్యత ప్రమాణాలు పాటించి చేపడుతున్నారని,బ్రిడ్జి నిర్మాణం అతి త్వరలో పూర్తయి ప్రజల సమస్యలు తీరనున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రివర్యులు ధన సరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల



మేరకు ఏటూరునాగారం మండలం, కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ.కొండాయి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ వతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయవలసిందిగా కోరినారు.అదేవిధంగా బ్రిడ్జి పనులు డే అండ్ నైట్ నడుస్తున్నాయని, కాంట్రాక్టర్ కూడా బ్రిడ్జి పనులను నాణ్యతతో చేస్తున్నారని,ఎండాకాలం వరకు పనులన్ని పూర్తి అవుతాయాని అన్నారు. అదేవిధంగా మేడారం జాతరకు చిన్నబోయినపల్లి టూ మేడారం వరకు భక్తులు వెళ్ళుటకు కొండాయి వాగు పై 50 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం కొరకు మంత్రి సీతక్క మంజూరు చేయించారు టెండర్ కూడా పూర్తయిందని రెండు రోజులలో రోడ్డు పనులు చేస్తారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్ర సీతక్క అధికారులతో ఇప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. అతిత్వరలో శాశ్వతంగా కొండాయి ప్రజల సమస్యలు తీరనున్నాయని ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు దబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్‌సర్దార్, తాగూర్,తిప్పనాపెల్లి రవీందర్,కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాప్ ఫైర్ ఆఫీసర్...

- **ములుగు జిల్లా ఫైర్ అధికారి సాహసోపేతం**
- **కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సైక్లింగ్**
- **16 రోజుల కాలంలో 4000 కిలోమీటర్లు**
- **జాతీయ ఐక్యత రాగం కోసమే సైక్లింగ్**
- **నాకు ఎంతో గర్వంగా ఉంది**
- **ములుగు జిల్లా ఫైర్ అధికారి నాగరాజు**



**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ 16 రోజుల లో పూర్తి చేసి వస్తున్న మన వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు, రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్ వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరు కున్నారు.

**ఆసియా లో అతి కష్టమైన మరియు పెద్దది ఈ సైక్లింగ్ రూట్.**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఫిట్ ఇండియాలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇండియా లో మొట్ట మొదటిసారిగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ ఎక్స్పెడేషన్. ఏ రైడ్ ఫర్ యూనిటీ ఇండియా 31 స్టేట్స్ నుంచి దాదాపు 3000 వేల మంది సైక్లిస్ట్ అప్లై చేసుకోగా 150 మందిని ఎంపిక చేశారు.

ఈ రైడ్ ఆర్గనైజ్డ్ డేర్ 2 గేర్ వారు రోజుకు దాదాపు 250 కి మీ దూరం ప్రయాణించే విధంగా ప్లాన్ చేశారు .

ఈ సాహసం గురించి వారి మాటల్లో

"కాశ్మీర్ నుంచి ప్రయాణం మొదలు జమ్మూ చేరుకోవడం కాశ్మీర్ అందాలు అదొక అందమైన అనుభూతిని కలిగిస్తుంది. జమ్మూ, దొహ్రా,ఢిల్లీ కి మూడవ రోజు చేరుకొని మరుసటి రోజు గేట్ వే ఆఫ్ ఇండియాగా మీదుగా పింక్ సిటీ జైపూర్ చేరుకొని అక్కడి పింక్ సిటీ అందాలు, వారి వేష ధారణ చూస్తూ ఉదయపూర్ నుండి గోద్రా చేరుకొని మరుసటి రోజు “స్టాచ్యూ ఆఫ్ యూనిటీ” సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించడం జరిగింది. అక్కడి నుండి ధోలే, బీడ్ నుంచి మహారాష్ట్ర సోలాపూర్ అక్కడి నుండి కర్ణాటక ఇల్కల్ , సిరా, తమిళనాడు లోని ధర్మపురి, దిండిగల్ నుండి గమ్యస్థానం కన్యాకుమారి చేరుకోవడం జరిగింది.

ఈ అవకాశం కల్పించిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు.

అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన వరంగల్ ట్రైసిటీ సైక్లిస్టులు చంద్రశేఖర్ రెడ్డి,రవికుమార్, గోపి, జయరాజు, విద్యాసాగర్లు మరియు ఇతర మిత్రులకు ధన్యవాదములు.

# వాకర్స్ లకు టీషర్టుల పంపిణీ

- **ప్రతి ఒక్కరూ ఉదయాన్నే వాకింగ్ చేయాలి**
- **నడకతో ఎన్నో ప్రయోజనాలు**
- **వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**




**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

మండల కేంద్రంలో ఉదయం నడక కార్యక్రమంలో పాల్గొంటూ ఆరోగ్య అవగాహనను పెంపొందిస్తున్న వాకర్స్ లకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కొట్టి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా ముద్రించిన టీషర్టులను ఎస్సై చల్లా రాజు చేతుల మీదుగా వారికి అందజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. నిత్యం నడక ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువత తమ రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతిరోజు కొంతసేపు వాకింగ్ చేస్తే శరీరం చురుకుగా మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదే సులభమైన మార్గమని అన్నారు. అనంతరం మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ.. నేటి జీవనశైలిలో వ్యాయామం చేసే అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు కనీసం అరగంట పాటు వాకింగ్ చేయాలని అన్నారు. వాకర్స్ గ్రూప్‌కు చెందిన సభ్యులు అందించిన ప్రోత్సాహానికి సంతోషం వ్యక్తం చేస్తూ, టీషర్టుల పంపిణీ తమపై ఉన్న నమ్మకానికి గుర్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ టీమ్ బానోత్ యోగి, అజ్మీర రమేష్, మంద రమేష్, వడ్డేపల్లి నగేష్, రెడ్డి శ్రీధర్, ఆకుల సుమన్, పల్నాటి కోటి, మామిడిశెట్టి ధర్మతేజ, పసునూటి నవీన్ లు పాల్గొన్నారు.

# జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు చేయూత

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 19:**

జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో జ్యోతి గాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు నిరు పేద కుటుంబాలకు చెందిన మహిళలకు రామగుండం మహిళా శిషు సంక్షేమ శాఖ సి డి పి ఓ,అలేఖ్య చేతుల మీదుగా చీరలను పంపిణి చేశారు వారు మాట్లాడుతూ సేవ సంకల్పం సమాజంలో మానవియతను ఆవిష్కరిస్తుందని అన్నారు.అంతేకాకుండా పాకెట్ మనీ అందించారు,జయంతి సందర్భంగా కేక్ ను కట్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

ఫౌండేషన్ కార్య నిర్వాహకుడు దయానంద్ గాంధీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముద్దసాని సంధ్యా రెడ్డి, చింతిరెడ్డి సంతోష రెడ్డి, జంగంపెల్లి పోషం ,సంజీవ రెడ్డి, సమ్మయ్య తదితరులు ఉన్నారు.






# నర్సింగాపూర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**డి డి 9 వార్త, వెంకటాపూర్ :**

ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ లో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ సార్ సందర్శించారు. ఈరోజు విద్యార్థుల యొక్క వర్క్ బుక్స్ , లైబ్రరీ రిజిస్టర్, లెసన్ ప్లాన్స్, పరిశీలించడం జరిగింది. బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా యాక్షన్ ప్లాన్ ఏ విధంగా తయారు చేయాలో వివరించడం జరిగింది. క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ నలభై ఐదు నిమిషాలు పరిశీలించడం జరిగింది. విలువైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ఉపాధ్యాయులు సుమన్ లు పాల్గొన్నారు.



# ఎస్టీ జాబితా నుండి లంబాడీలని తొలగించాలి

- **5వ , షెడ్యూల్లో ఆదివాసుల ప్రాంతాలలో లంబాడీల అక్రమకట్టడాలను నిలిపివేయాలి...**
- **తుడుం దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగా సునీల్**

**తాడ్వాయి (నవంబర్ 19 డిడి 9 వార్త) :-**

మేడారం లోని స్థానిక ఆదివాసులను పావుగ వాడుకొని, చట్టం తెలియని అక్షరాభ్యసం లేని అమాయకపు ఆదివాసులకు మాయ మాటలతో మభ్యపెట్టి ధన ఆశ కలిపించి మద్యానికి బానిస చేస్తూ కొందరి స్థానిక ఆదివాసీ రైతుల భూమిని, రోడ్డు కి ఇరువైపుల వ్యాపారానీకి అనువుగా ఉన్న స్థలాలను కొనుగోలు చేస్తున్నారని మేడారం గ్రామ ఆదివాసులు మరియు తూడం దెబ్బ కార్యవర్గం లంబాడీల పట్ల ధ్వజమెత్తారు.

5వ షెడ్యుల్ లోని ఆదివాసుల ప్రాంతాల్లో అక్రమంగా అన్యకులలు ప్రత్యేకంగా లంబాడీలు రోజు రోజుకూ వ్యాపారాన్ని ఆసరా గా చేసుకుని ఇక్కడి భూమి పై పట్టు సాధించి ఆదివాసీ ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ ల ఆచార వ్యవహారాల్లో కూడా తల దూర్చే ప్రయత్నం చేస్తున్నారని మేడారం తుడుం దెబ్బ అధ్యక్షుడు గడిగ సునీల్ పేర్కొన్నారు.

ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆదివాసీ సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీల పోరాటానికి, ST జాబితా నుంచి లంబాడీల తొలగింపు కు పూర్తి స్థాయి లో మద్దతు తెలుపుతన్నట్లు మేడారం తుడుం దెబ్బ అధికార ప్రతినిధి , సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన రవి తెలిపారు...

ఈ కార్యక్రమంలో గ్రామ ఆదివాసీ పెద్దలు చిడెం బాబురావు, సిద్దబోయిన నర్సింగరావు, ఆలం అర్జున్, అట్టం నరేష్, సురేష్, సిద్దబోయిన రవి, ఆలం సుధీర్, చక్రి, అనిల్, మేడారం తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి పీరీల వినోద్ , తదితరులు పాల్గొని లంబాడీల చొరబాటు పట్ల అక్రమ కట్టడాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు....



## దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 19:**

గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే పూల మాలలేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,బొంతల రాజేష్, గుండేటి శంకర్,కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, ముస్తఫా.మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు...

**భద్రాచలం నియోజకవర్గం.**

దుమ్ముగూడెం మండలం ములకపాడు మరియు కటాయిగూడెం మరియు ఆర్లగూడెం మరియు కాశీనగరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు...

రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ మరియు మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సారలమ్మ గుడిసన్నిదిలో సమ స్యలపై నిర్లక్ష మెందుకో..?





- **పిచ్చి మొక్కలతో అద్వాన్నంగా విడిదిగృహం,,**
- **పనికి రాకుండా పాడైన మరుగు దొడ్లు,,**
- **ఉరుస్తున్న సారలమ్మ ఆలయంపై పట్టింపేది,,?**
- **అదికారుల నిర్లక్ష వ్యవహారం**

**ఏటూరునాగారం క్రైం బ్యూరో నవంబర్ 19 (డిడి9 వార్త)**

మహజాతర ముంచకొస్తుంది,మేడారంలో గద్దెలు ప్రహరిగోడ పనులు చేపిస్తున్నారు, కాని సారలమ్మ కొలువుదీరిన కన్నెపెల్లిలో సమస్యలు నెలకున్నయి, సారలమ్మ గుడి ఆవరణలో సమస్యలపై పట్టింపేదని పూజారులు, గ్రామస్తులు భక్తులు ప్రశ్నిస్తున్నారు, సారలమ్మ ను దర్సించుకునేందుకు కన్నెపెల్లికి వచ్చిన భక్తులు విడిదికోసమని నిర్మించిన విడిదిగృహం పిచ్చిమొక్కులు మొలచి అద్వాన్నంగా మారిందని, అందులో విడిదిచేసెందుకు భక్తులు వెల్లడంలేదని భయపడుతున్నారని అంటున్నారు, భక్తులు ఆరుబయట చెట్లకిందనెఇదిలా వంటా,వార్పుచేసుకుని,సేదతీర్చుకుంటున్నారని తెలిపారు,ఇదిలా ఉండగా భక్తులకోసం నిర్మించిన మరుగుదొడ్లు కూడపనికి రాకుండా పోయాయి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మేడారంపనులకు మాత్రం కోట్లాదిరూపాయలను కేటాయించారు. అదే సారలమ్మ కొలువుదీరిన గుడి,సమస్యల పైపట్టింపులేకుండా పోయిందని ఆరోపనలు వస్తున్నాయి సారలమ్మపూజామందిరం పైకప్పుశిథిలమైంది, వర్షంనీరంతా గుడిలోకి పోయి ఉరుస్తుందని తెలిపారు,

**సారలమ్మ గుడిమరమ్మ త్తులేవి,,?**

సారలమ్మ గుడిమరమ్మత్తులు లేవని ప్రదానపూజారులు తెలిపారు కన్నెపెల్లిలో విలేకర్లతొ మాట్లాడుతు చాలాకాలంగా సారలమ్మ గుడి అభివృద్దిని పట్టించుకోవడం లేదని పూజారులు వాపోతున్నట్లు తెలిపారు, ఇక్కడిసమస్యలపై పట్టింపులేకుండా పోయిందని పూజారి ఆ వేదనవ్యక్తం చేశారు దేవాదాయ అధికారులైతె ఇటువైపుకన్నెత్తి చూడటంలేదన్నారు, మంత్రి కూడపట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు, మేడారంలోని గద్దెల పనులకు, రోడ్లపనులకు కోట్ల నిధులు కేటాయించి, సారలమ్మ గుడి అభివృద్ధికి నిధులు కేటాయంచకుండా వివక్షత చూపుతు పక్షపాతదోరణి అవలంభిస్తున్నారని పూజారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు

**ఇప్పటికైనా అభివృద్ధికి నిధు లు కేటాయించాలె,,!!**

సారలమ్మ గుడి అభివృద్ధికి నిదులుకేటాయించాలని సారలమ్మపూజారి కాక సారయ్య కోరారు, వివక్షత చూపడం బాగాలేదన్నారు తెలిపారు, మేడారంలొ పనులు చేయించడం,, సారలమ్మ ఉన్నకన్నెపెల్లిలొ ఇప్పటికి బజారంతా చీకటిలోనె మగ్గుతుందన్నారు రోడ్డుసౌకర్యం బాగానే ఉంది గ్రాాస్తులకు భక్తులకు బాగానే ఉందన్నారు మహజాతరకు ముందుగానే భక్తులు సారలమ్మగుడికి మొక్కుల కోసం వస్తున్నారని తెలిపారు,మహ జాతర ముంచుకోస్తుంది ఇంకెప్పుడు పనులు చేస్తారని ప్రశ్నిస్తున్నారు సారలమ్మ గుడిపనులపై వివక్షత చూపుతున్నట్లు ఇప్పటికె తెలుస్తుందన్నారు,

# రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేయాలి

- **ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు..**

**కరకగూడెం/నవంబర్ 19. డి డి 9 వార్త**

బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే గౌ.శ్రీ రేగా కాంతారావు గారి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో కరకగూడెం మండల వ్యాప్తంగా ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మత్తులు చేయాలని BRS పార్టీ తరుపున మండల ప్రజా పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,యువజన నాయకులు ,సోషల్ మీడియా,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....




## మణుగూరు బయ్యారం ప్రధాన రహదారికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

- **అఖిల పక్షం డిమాండ్**

**మణుగూరు.నవంబర్19 (DD9 వార్త):**

మణుగూరు నుండి బయ్యారం వరకు గల ప్రధాన రహదారికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిత్యం వందలకొద్దీ ఇసుక లారీలు, బి టీ పి ఎస్ కు బొగ్గు రవాణా చేసే భారీ టిప్పర్లు తిరుగుతుండడంతో రహదారి పూర్తిగా దెబ్బతిని నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నా అధికారులలో చలనం లేదని వారు పేర్కొన్నారు.

మణుగూరు ప్రాంతానికి అనేక నిధులు మంజూరు చేస్తున్నా వాటిని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించకుండా ఏం చేస్తున్నారని వారు అధికారులను ప్రశ్నించారు.

వెంటనే మరమ్మత్తులు చేపట్టి రహదారిని బాగు చేయడంతో పాటుగా మణుగూరు నుండి బయ్యారం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. లేని పక్షంలో భవిష్యత్ లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



# మోక్షం ఎప్పుడో...

- అశ్వాపురం మండలంలో ఆర్ అండ్ బి రోడ్డుపై దుమ్ము, దూలి తీవ్రం వాహనదారుల ఫైర్..
- రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనుల మోక్షం ఎప్పుడు... ప్రజలు ఆవేదన
- అశ్వాపురం మండలంలో ఆర్ అండ్ బి విభాగానికి చెందిన ప్రధాన రహదారి రెండు సంవత్సరాలుగా అసమాప్తంగా ఉండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. రోడ్డుకి రెండు వైపులా వేసిన మెటల్ అలాగే ఉండిపోవడం వల్లన రోజు వారీగా ప్రయాణించే వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు, వృద్ధులు—అందరూ దుమ్ముతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్టు వెల్లడిస్తున్నారు.





**పినపాక / నవంబర్ 19 డి డి 9 వార్త**

అశ్వాపురం గ్రామస్థుల వివరాల ప్రకారం, రహదారి పనులు పూర్తవుతాయని ఆశాజనకంగా అధికారులు మాటిచ్చినా, రెండు సంవత్సరాలు దాటిపోయినా రోడ్డు బ్లాక్‌టాప్ పనులు ప్రారంభంకానందే ఉందని చెబుతున్నారు. రోడ్డుమీదుగా ఒక్క వాహనం వెళ్లినా గాలిలోకి ఎగసే దుమ్ము కారణంగా దారి కనిపించని స్థాయికి పరిస్థితి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ఉదయం, సాయంత్రం సమయాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో దుమ్ము సమస్య మరింత పెరుగుతోందని అంటున్నారు.

**వాహనదాలను వివరణ కోరగా...?**

వాహనదారులు చెబుతున్నదేమిటంటే—రహదారి రెండు వైపులా ఉన్న మెటల్ గట్టిగా ఎండిపోయి దుమ్ము రూపంలో గాల్లోకి ఎగసిపోతుంది. దాని కారణంగా బైక్‌లు నడపడం ప్రమాదకరంగా మారిందని, కళ్లలో, ముక్కులోకి దుమ్ము చేరి ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని పేర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటే ఆ దుమ్ము వారి కోసం పెద్ద కష్టంగా మారుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులైతే రోజూ దుమ్ములో నడుస్తూ ఇబ్బంది పడుతున్నారని తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వర్షాలు పడే సమయంలో ఈ మెటల్ రోడ్డు అంచుల్లో చేరిపోవడం వల్ల గుంతలు ఏర్పడి ప్రయాణం భారమవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. వేసవిలో అయితే గాలిలో దుమ్ము మబ్బుల్లా ఎగురుతుండగా, వర్షాకాలంలో గుంతలు, జారుడు పరిస్థితి ప్రజలకు తలనొప్పిగా మారిందని పేర్కొంటున్నారు. రహదారి పూర్తిగా డ్యామేజ్ అయిపోయే పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సమస్యను గుర్తించి రహదారి బ్లాక్‌టాప్ పనులు త్వరితగతిన చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మండల అభివృద్ధి అధికారులు, ఆర్ అండ్ బి విభాగం ఈ సమస్యపై వెంటనే స్పందించకపోతే ప్రజలు దీక్షలు, ఆందోళనలు చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**గ్రామస్తులు పలు మార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన అంతా నిర్లక్ష్యం వహిస్తున్నరు... ఆవేదన**

గ్రామ పెద్దలు, సంఘ నాయకులు కూడా ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పనులు సాగకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు వచ్చినా, పనులు జరగకపోవడం ప్రజల్లో నిరాశకు దారి తీస్తోందని వారు పేర్కొన్నారు. అశ్వాపురం మండల ప్రజలు కోరుకుంటున్నదల్లా—సురక్షితమైన, దుమ్ములేని రహదారి మాత్రమే. రెండు సంవత్సరాలుగా రోడ్డుపై ఉన్న ఈ మెటల్ ప్రజల ప్రయాణాన్ని కష్టతరం చేస్తోంది. కనీసం ఇకపై సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



# మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ 108వ జయంతి ఘనంగా నిర్వహించారు

**భద్రాచలం, నవంబర్ 18, (డిడి9 వార్త)**

భారతదేశ తొలి మహిళా ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బ్రిడ్జి సెంటర్‌లో గల ఆమె విగ్రహానికి మైనార్టీ సెల్ నాయకులు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే అలీమ్ మాట్లాడుతూ, భారతదేశంలో హరిత విప్లవం, పేదరిక నిర్మూలన కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి అనిర్వచనీయమని కొనియాడారు. ఇందిరమ్మ అంటే ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతానికి పర్యాయపదంగా నిలిచారని, ఆమె ప్రజాపాలనకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు యం డి ఆరీఫ్, పట్టణ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీం పాషా, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అలీ, రియాజ్, సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యమ్ డి బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ నక్సల్సే ప్రమాదకరం

- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హుజూరాబాద్ /నవంబర్ 19 (డీడీ9, వార్త) :**

అమాయక నక్సలైట్ల ప్రాణాలతో చెలగాటమాడి రాజకీయ ప్రయోజనాలు చూసుకునే అర్బన్ నక్సల్స్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. బుధవారం హుజురాబాద్‌లో జరిగిన బూత్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. అడవుల్లో దళిత-గిరిజన యువకులు మావోయిస్టుల పేరుతో మరణిస్తుంటే, వారిని రెచ్చగొట్టే అర్బన్ నక్సల్స్ మాత్రం కమిషన్ పోస్టులు, నామినేటెడ్ హోదాలు, ఆస్తులు అనుభవిస్తున్నారని మండిపడ్డారు. "ప్రతి మరణం వెనుక ఎన్ని కుటుంబాలు ఛిద్రమవుతున్నాయో ఈ అర్బన్ నక్సల్స్‌కి తెలుసా?" అని ప్రశ్నించారు. సిద్ధాంతాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం పేరుతో మాట్లాడే అర్బన్ నక్సల్స్... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోయినా మౌనంగా పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారని ఆయన నిలదీశారు. మహిళలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి అమలుకాలేదని మండిపడ్డారు. మావోయిజానికి బీజేపీ ఎప్పటినుంచో వ్యతిరేకమని, "తుపాకీతో రాజ్యాధికారం సాధ్యం కాదు... ప్రజలు అంగీకరించరు" అని స్పష్టం చేశారు. అమాయక మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్సే బాధ్యులని అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను నాలుగో స్థానానికి తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని, ప్రపంచ నాయకులే ఆయన పనితీరును అభినందిస్తున్నారని తెలిపారు.అడవుల్లో ఉన్న మావోయిస్టులకు విజ్ఞప్తి చేస్తూ "అర్బన్ నక్సల్స్ మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. లొంగిపొండి, ప్రభుత్వ సహాయంతో సుఖంగా జీవించండి. అమిత్ షా మాట ప్రకారం మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం" అని బండి సంజయ్ హెచ్చరించారు.



# జాబ్ మేళా పేరుతో నిరుద్యోగ యువత ను మోసం చేయటం సింగరేణి యాజమాన్యం కు తగదు

- నిరుద్యోగ ఉపాధి మాటలకే పరిమిత మా .
- అధికారులు స్థానిక యువతకి స్పష్టమైన ప్రకటన చేయాలి
- మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ

**పినపాక /నవంబర్ 19 డి డి 9వార్త**

మణుగూరు ఏరియాలోని ఈనెల 19న మెగా జాబు మేళ అంటూ సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకులను తప్పుదారి పట్టిస్తూ జాబ్ మేళా పేరుతో మోసం చేస్తోందని మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆమె

విలేకరులతో మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కోసం నవంబర్ 9న స్థానిక ఎమ్మెల్యే ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో "మెగా జాబ్ మేళా" పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించిన అధికారులు, మరుసటి రోజే విలేకరుల సమావేశం పెట్టి మరోసారి పెద్ద ఎత్తున పోస్టర్లు విడుదల చేశారని. నవంబర్ 19వ తేదీన పినపాక ప్రాంతంలోని ఏజెన్సీ ఏరియా యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. దీంతో తమకు ఉపాధి లభిస్తుందని, ఉపాధి కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న యువత సుదూర ప్రాంతాల నుండి మణుగూరు వచ్చిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా కోసం ఆశగా ఎదురుచూసిన సింగరేణి అధికారులు ఏ కారణం చెపకుండానే కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రచార ఆర్భాటాలతో పోస్టర్లతో ప్రచార కార్యక్రమం చేపట్టిన అధికారులు జాబ్ మేళా రద్దుకు ఏకారణం చెప్పకుండా ఎలా రద్దు చేశారని ఆమె నిలదీశారు. ఇంత పెద్ద కార్యక్రమం



నిలిచిపోయినా, ఏ ఒక్క మీడియా సంస్థ కూడా "ఎందుకు వాయి దా?" అనే ప్రశ్న అడగలేని పరిస్థితి నెలకొ నడం బాధాకరమని అభిప్రాయపడ్డారు. అధికారుల ఇచ్చే ""చాయ్-బిస్కెట్ల" కోసం వాస్తవాలు పక్కన పెట్టి రాయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలనే బాధ్యత మీడియాపైన ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. నిజాలను నిర్భయంగా ధైర్యంగా వెలుగులోకి తేవాలని, అంతేకానీ సింగరేణి అధికారులకు వత్తాసు పలుకుతూ కొమ్ము కాయటం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా మీడియా ప్రతినిధులు నిరుద్యోగ యువత కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇకనైనా స్థానిక సింగరేణి జీయం, ఎమ్మెల్యే స్థానిక నిరుద్యోగ యువత ఉపాధి కోసం కృషి చేయాలని,

జాబ్ మేళా సంగతి ఎలా ఉంచితే, స్థానిక ఓబీ కంపెనీ, ఎస్ఎంఎస్ ప్లాంట్, ఏషియ న్ పెయింట్ బెల్ట్, సివిల్ వర్క్స్ టెండర్స్, కొత్తగా వచ్చే ఎస్ ఎన్ పి సి, గెస్ట్ హౌస్ టెండర్లలో ఉపాధి కల్పించడం వారికి మీరిచ్చే బహుమతిగా నిరుద్యోగులు భావిస్తారు అన్నారు...



## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళి అర్పించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

**తాడ్వాయి ( నవంబర్ 19 డిడి వార్త) :-**

భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ , భారత రత్న దేశసేవకై తన జీవితాన్ని అంకితం చేసిన ఆ మహనియురాలు .... శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారు దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజా భవన్ లో వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్కతో పాల్గొన్న తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జురి శ్రీనివాస్ , మండల నాయకులు , కోళ్ల వెంకన్న , దాయ వెంకటేశ్వర్లు , అలెమ్ సాంబశివరావు , తదితర నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మధిర ఆర్సీ,నవంబర్ 19,(డిడి9 వార్త):**

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరూంశెట్టి కిషోర్ మాట్లాడుతూ

ఇందిరా గాంధీ భారత రాజకీయాలలో అపూర్వమైన నాయకత్వం కనబరిచారను,దేశ అభివృద్ధి,జాతీయ ఏకత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయనీ అన్నారు. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం,అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుంది. గ్రామీణ ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్యసేవాదళ్ అధ్యక్షుడు అదురి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పతేపరపు సంగయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి డేవిడ్, ఊట్ల రాంబాబు,కోటా డేవిడ్,మైలవరపు చక్రి,షేక్ గౌసుద్దీన్, ఎండి రహీంలు పాల్గొని నివాళులు అర్పించారు.

# మదనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా సంధ్యారాణి

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండల మదనపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కందకట్ల సంధ్యారాణి ని నియమిస్తూ నియామక పత్రం అందజేసిన ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి సూచనల మేరకు ములుగు మండల మదనపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ కమిటి ఎన్నిక... ములుగు మండల మదనపల్లి గ్రామములో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎంపిక కొరకై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని గారు విచ్చేసి మదనపల్లి



గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని ఎంపిక చేసి, మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలిగా కందకట్ల సంధ్యారాణిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.

**మదనపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ...**

అధ్యక్షురాలు: కందగట్ల సంధ్యారాణి
ఉపాధ్యక్షురాలు: భూక్య యమున
ప్రధాన కార్యదర్శి: బంక అరుణ
అధికార ప్రతినిధి: కందకట్ల చంద్రకళ..
కోశాధికారి: బలుగూరి రజిత...
కార్యదర్శి: పోరిక రజిత ..
సహాయ కార్యదర్శి: భూక్యా కవిత...

**కార్యవర్గ సభ్యులు...**

కొర్ర సుమిత్ర
మాలోత్ రజిత
అన్నం సునీత
వంక సమ్మక్క
గుర్రపు లక్ష్మీ
కందకట్ల శ్రీదేవి
భూక్యా కవిత
వంక శ్రీజ

మోత్కూరి స్వరూప ను మదనపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ కమిటీని నియమిస్తూ ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకురాలు అందరూ పాల్గొన్నారు. ములుగు పట్టణ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ కార్యదర్శి అల్లూరి సంధ్య, జక్కుల స్వర్ణ, కొయ్యడ లక్ష్మి, ఎండి. ఆసియా తదితర నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా??

- **తక్షణమే రోడ్డు పనులను పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలి**
- **బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ డిమాండ్***

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

కేవలం రాజకీయాలే పరమావధిగా ఎందుకు నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ములుగు పట్టణంలోని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని కోగిల మహేష్ అన్నారు. బతుకమ్మ పండుగను ఆసరాగా చేసుకొని కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి తోపుకుంట వరకు హడావిడిగా సెంటర్ లైటింగ్ పనులను ప్రారంభించి, పూర్తి చేయకుండా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని చిత్తశుద్ధి ఉంటే వెంటనే అసంపూర్తిగా ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కోగిల మహేష్ హెచ్చరించారు. రోడ్డు మధ్యలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించకుండా సెంట్రల్ లైటింగ్ లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయకుండా హడావిడిగా పనులను ప్రారంభించి ఏదో అభివృద్ధి పనులను చే



స్తున్నట్లు అబూత కల్పనలు చూపించడం తప్ప నిజంగా ములుగు పట్టణ అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని కోగిల మహేష్ అన్నారు.

మంత్రి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అధికారులకు పనులను ప్రారంభించడంలో ఉన్న శ్రద్ధ పూర్తి చేయడంలో ఆ శ్రద్ధ లోపించిందని కోగిల మహేష్ తెలిపారు. కేవలం ఓట్ల రాజకీయాలే తప్ప ములుగు పట్టణ అభివృద్ధి పై ఏమాత్రం ఆలోచన లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది ములుగు మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారని గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు తప్ప ఈ ప్రభుత్వ హయాంలో ఏ అభివృద్ధి జరగడం లేదని జరిగిన అభివృద్ధి కేవలం కమిషన్ల కోసమే జరుగుతుంది. తప్ప ప్రజల బాగోగు కోసం కాదని కోగిల మహేష్ తెలిపారు. వారం రోజుల్లో పనులను ప్రారంభించి పూర్తి చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని కోగిల మహేష్ హెచ్చరించారు.

# సకాలంలో మహిళలకు చీరలు పంపిణీ చేయాలి

- **వీడియో కాన్ఫరెన్సోల్లో మంత్రుల ఆదేశాలు**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు సకాలంలో పంపిణీ చేయాలి ఆడబిడ్డలకు సారె చీరె అందించడం తెలంగాణ సాంప్రదాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి--- ములుగు జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులందరికీ సకాలంలో చీరలను పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు సారె, చిరె ఇవ్వడంసాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

బుధవారంఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందని, పండుగ వాతావరణంలో చీరలను పంపిణీ చేయాలని సూచించారు. మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అని, డిసెంబర్ 9 నాటికిపూర్తిస్థాయిలో చీరలను పంపిణీ చేయాలని ఆదేశించారు.



వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సమాఖ్యసభ్యులందరికీ చీరలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

# అద్భుతమైన... అందాల ఈసీతాకోక చిలకలు!!

- తాడ్వాయి,లక్నవరంలో 80 రకాల జాతులు,,
- ఏకోటూరిజంలో ఎన్నెన్నో అద్బు తాలు, చిత్రమైన విచిత్రాలు,,
- కొత్తరకమైన జీవవైవిద్యజాతు లు నివాసం,,
- 13 రాష్టాల వైల్డులేఫ్ ప్రతినిధు ల సర్వేలో వెల్లడి,,



**ఏటూరునాగాగారం క్రైం బ్యూరో నవంబర్ 19( డిడి9వార్త)**

ఏజెన్సీల అడవుల్లొ విహరిస్తున్న సీతాకోక చిలుకలు ఎంతొవైవిద్యాన్ని చూపుతున్నాయి లక్నవరం,,య అడవుల్లొ ఈ సీతాకోక చిలుకలు సుమారుగక 80 జాతులు ఉఅటాయి,,అటవీశాకు చెందిన 13 రాష్టాలకు చెందిన వైల్డలేఫ్ విభాగం ఇక్కడ అడవులను సందర్సించి పరీశోదనలు చేశారు.సుమారు వారంరోజులపాటు నిర్వహించిన పరీశోదనలొ లక్నవరం ఏరియాలొ పది బీట్లును సందర్సించారు, అదేవిదంగక తాడ్వాయి అడవులొ మేడారం,జలగలంచ, మొండ్యాలతోగు, చింతలమోరీ,,ఊరట్టం కొండ్రేటి వాగు, కొండపర్తి, కామారం అడవులు, దామెరవాయి సూరగొండయ్య గుట్ట అడవులు,,చెట్లపై విహరిస్తున్న ఈ సీతాకోకచిలకలు ఆకులపై వాలడం ప్రకృతిలొ లభించిన ఆహారాన్ని తేనెరూపంలొ ఆకులపై వదలడం, ఇందులొ 80 రకాల జాతులు వాటిజీవన విధానంలొ వైవిద్యాన్ని చూపుతున్నాయని తెలిపారు, వైల్డ్ లేఫ్ ప్రతినిది చిత్రశంఖర్ ఆద్వర్యంలొ ఎనిమీది బృందాలు అడవిలొ పర్యటించారు,

**మానవమనుగడకు దోహదం!**

ఏజెన్సీ అడవులలొ చెట్లపై తిరుగాడె సీతాకోక చిలకలు చిత్ర,విచిత్రంగా వైవిద్యంగా వాటిజీవనం ఉంటుంది అడవిలొ లభించె దినుసులు, కావాలసిన ఆహరాన్ని తీసుకుని తెనేరూపంలొ చెట్ల ఆకులపై విడుస్తాయి, ఈ చిలకల తిరగాడటం ఓ మెరుపువలె ఉఅటుంది, అడవుల్లొ పర్యటించె , పర్యాటకులు,తెలుగురాష్టాల పర్యాటకులె కాకుండా, దేశ,విదేశాల నుంచి వచ్చిన ప్రొపేసర్లు, స్టూడెంట్లు, విద్యార్థులు, విద్యావేత్తలు ఈసీతాకోక చిలకలు చూసీ అబ్బురపడుతున్నారు దామెరవాయి, మేడారం, తాడ్వాయిలొ అడవుల్లొ విహరిస్తుంటె ఎంతొ ఆశ్చర్యపోతారు,

**వైల్డ్ లేఫ్ ప్రతినిదుల సర్వేలో,,,**

ఏజెన్సీలోని అడవుల్లొ చిత్ర,విచిత్యమైన జంతువులు ఉన్నట్లు, చీతాకోక చిలుకలను గుర్తించారు, వైల్డ్ లేఫ్ ప్రతినిధులు, మేన్ బాస్ చిత్రాశంకర్ అద్వర్యంలొ చాలామంది విభాగం మహిళాప్రతినిధి టీమ్ పోటీ ఫీచర్ చూపించారు, దీనికి డి ఎఫ్ ఓ ఆదేశాలు, ఎఫ్ డి ఓ సూచనలు ఇచ్చారు. ఎఫ్ ఆర్ ఓ పోలెం నరేందర్ కృషి ఎంతొ ఉంది ఇందులొ వైల్డ్ లేఫ్ విభాగం ఎఫ్ ఎస్ ఓ లు ,బీటదీకారులు, బెస్త క్యాంప్ సిబ్బంది పాల్గోన్నారు,

## హర్షం వ్యక్తం చేసిన చిర్రమల్ల గ్రామస్తులు

- నూతన నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్(యన్ఏఈ) రాష్ట్ర అధ్యక్షులుగా మైపతి వెంకటేశ్వర్లు




**పినపాక/ నవంబర్ 19 డి డి 9 వార్త**

కరకగూడెం మండలం చిర్రమల్ల గ్రామం చెందిన మైపతి వెంకటేశ్వర్లు ను హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో జాతీయ అధ్యక్షులు ఓ యన్ జి సి మాజీ డిప్యూటీ చైర్మన్ యన్ కె.సోనారే అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు (యన్ఏఈ)గా మైపతి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏజెన్సీ ప్రాంతమైన కరకగూడెం మండలము చిర్రమల్ల గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబం నుండి చదువులో ప్రతిభ కనబరుస్తు ఉన్నత స్థాయి వరకు ఎదగడం తో గ్రామస్తులు ఎంతో ఆనందించారు. ప్రస్తుతం ప్రముఖ ఐ టి కంపెనీ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఉన్నందుకు. గ్రామస్తులు పెద్దలు అందరూ హర్షం వ్యక్తం చేశారు...



# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే గండ్ర సత్య

**నారాయణ రావు భూపాలపల్లి నవంబర్ 19 (డిడి 9వార్త)**

అర్హులైన నిరుపేదలకే పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇండ్లు ఎంపిక చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో బుధవారం నాడు భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృఢ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు 170 కోట్ల రూపాయలు నిధులుతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయి లో నిర్మించి అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి నాలుగు దశలలో విచారణ చేపట్టిన తరువాతనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇండ్లు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు చీరలు అందాలి

**భూపాలపల్లి నవంబర్ 19 ( డిడి 9వార్త)**



రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు అందాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.

బుధవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఇందిరమ్మ చీరెల పంపిణీపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకటి శ్రీహరి, ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు, మంచిర్యాల నుండి వివేక్ తో పాటు హైదరాబాద్ నుండి సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జౌళి శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, సెర్ప్ సీఈఓ దివ్య ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ**

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామని తెలి పారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని,

ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని,

నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో చేపట్టాలని ఆదేశించారు.

మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో చీరెలు పంపిణీ చేపట్టాలన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా మహిళలను యజమానులను చేశామని తెలిపారు. స్కూల్స్ యూనిఫాం కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం,

ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేసి 150 స్టాళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు

ఆన్ లైన్ ద్వారా మార్కెట్ సౌకర్యం కల్పనకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని

పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తు లో మహిళల ఆర్థిక స్వావలంబనకు సంక్షేమ కార్యక్రమాలు అమలులో భాగంగా ప్రతి మహిళ ఆధార్, ముఖ గుర్తింపు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ కార్యక్రమాన్ని ఎలాంటి

వివాదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని తెలిపారు. యూనిఫామ్స్ కుట్టుట ద్వారా 30 కోట్లు, పాఠశాలల మరమ్మతులు కు 554 కోట్లు, పాడి పరిశ్రమ ద్వారా 70 కోట్లు ఆదాయం మహిళా సంఘాలకు సమకూరిందని తెలిపారు. వీడియా కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డిఆర్డీఓ, మహిళా సంఘాలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా మండల వారిగా షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు. కాటారం, భూపాలపల్లి డివిజన్లలో పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేందుకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని, ఎలాంటి ప్రోటోకాల్ సమస్య రావొద్దని స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డివో బాలకృష్ణ, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**మణుగూరు నవంబర్ 19 (డి డి 9 వార్త )**

మణుగూరు ప్రజా భవన్ కార్యాలయం లో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వేడుకలను ప్రారంభించి, ఆమె విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె నాయకత్వ లక్షణాలు, దూరదృష్టి, దేశానికి తీసుకువచ్చిన రాజకీయ, ఆర్థిక సంస్కరణలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు.

ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపట్టిన పలు సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటూ, యువత ఆమె ఆదర్శాలను అనుసరించాలని పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిరినాకి నవీన్,శివ సైదులు,కూరపాటి. సౌజన్య, గొడిశాల రామనాథం ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# పటేల్ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధి

**భూపాలపల్లి నవంబర్ 19 (డి డి 9 వార్త )**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని, అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపింప చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ 150 ఐక్యత పాదయాత్రను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. పటేల్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భారత దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.



కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ తపించేవారని అన్నారు. దేశంలో ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలు ఉన్నా అందరం ఒకటేనని చాటి చెప్పారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ విశేష కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మన దేశాన్ని డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం జెండా ఊపి డా బిఆర్ అంబేద్కర్ స్టేడియం నుండి విగ్రహం వరకు పాదయాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిన్టెండెంట్ బానోతు దేవిలాల్, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు, సంక్షేమ అధికారి శ్రీమతి మల్లేశ్వరి, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన సభ్యులు కన్నం యుగదీశ్వర్, తాటికొండ రవి కిరణ్ , గాలిఫ్, వాలంటీర్లు, మహిళా సంఘ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్స్ అప్పగించిన పోలీసులు

**మహాదేవపురం నవంబర్ 19 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహదేవ పురం పోలీస్ స్టేషన్ పరిధి లోని సూరారం గ్రామానికి చెందిన మామిడాల పోచాలు, పెద్దంపేట గ్రామానికి చెందిన బిసుల శ్రీనివాస్ లు తమ మొబైల్స్ ను పోగొట్టుకున్నారు. ఈ ఈ విషయమై మహదేవ పూర్ పోలీస్ స్టేషన్ లో వారు దరఖాస్తు ఇవ్వగా, పోలీసు వారు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి ఈ ఐ ఆర్) పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్ లను గుర్తించిన ఎస్సై పవన్ కుమార్ బుధవారం నాడు వారికి అప్పగించాడు.



# 28 న చలో సూర్యాపేట

- **కల్లు గీత కార్మికుల రణభేరి ని జయప్రదం చేయండి***
- **ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలి**
- **జిల్లా కేంద్రం లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ**
- **జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్.**
- **జిల్లా సీనియర్ నాయకులు కక్కెర్ల అశోక్ గౌడ్***



**డిడి 9 వార్త, ములుగు బ్యూరో:**

కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో జరుగు కల్లుగీత పోరు కేక రణభేరి బహిరంగ సభను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికి గౌడ్ ఊరికో వాహనంతో కదిలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు కక్కర్ల అశోక్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయ ఆవరణలో కల్లుగీత పోరు కేక చలో సూర్యాపేట బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి నర్స య్య గౌడ్ కక్కర్ల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంక్షేమానికి 5000 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని తాటి చెట్ల నుండి పడిన బాధితులపెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయలు తక్షణమే బాధిత కుటుంబాలకు ఇవ్వాలని అలాగే కార్పొరేషన్ చెక్కులు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛను 4000 రూపాయలు ఇవ్వాలని ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీ మొక్కులు అందించాలని ఏజెన్సీ ఏరియాలో గత 25 సంవత్సరాలుగా రద్దు కాబడిన సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేసి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని 560 జీవో ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి పది ఎకరాల భూమి కొనివ్వాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కల్లుగీత కమిటీ హాల్ నిర్మాణం చేయాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు జరుగు సూర్యాపేట రణభేరి బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున గీతా కార్మికు కదిరి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్ , తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులు గండు సదయ్య గౌడ్, తిర్రి సంపత్ గౌడ్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఎనగంటి బాలయ్య గౌడ్ తదితరులు 10 మంది గీత కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను కంటికి రెప్పలాగా చూడాలి

- **బానోతు స్వామి దాస్**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంక్షేమం కోసం తెచ్చిన"తల్లీదండ్రుల మరియు వృద్ధుల భరణ పోషణ చట్టం 2007"గురించి వివరించుటకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కుటుంబ సభ్యుల నుండి భరణం మరియు పోషణ లేని వృద్ధులు మరియు తల్లీ దండ్రులకు న్యాయ పరంగా రక్షణ కల్పించడమని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, కుటుంబ వ్యవస్థ బలపడడానికి, వృద్ధులు గౌరవ ప్రధమైన జీవితం గడపడానికి ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లడుతూ ,ఉచిత న్యాయ సహాయం పొందేవారు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఏ. నాగరాజు, కారోబార్ లక్ష్మణ్, వృద్ధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద

- **వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి.**
- **జిల్లా సంక్షేమ అధికారి తుల రవి**



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక మరియు ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు. మా ఆశయాలు, మా శ్రేయస్సు మరియు మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సంక్షేమాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి మాట్లాడుతూ.., వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద అని, వారే మన భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి వారిని బలహీనులుగా చూడకుండా వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్న కాలంలో పెద్దలు అంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం నేటి ఉరుకుల పరుగుల సమాజంలో వయోవృద్ధులు వృద్ధాశ్రమాల్లో ఉండే పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు.

మన ములుగు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి గారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు గారు, జిల్లా కలెక్టర్ గారు ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు.

జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధుల వాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జీ నాగేంద్ర, గణేష్, రమాదేవి, సఖి, విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

**మహాదేవపురం నవంబర్ 19 (డి డి 9 వార్త )**
భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న, ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం నాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని, దేశానికి ఆమె అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, నాయకులు కటకం అశోక్, రాఘవేంద్ర,తిరుపతిరెడ్డి ఎజాజ్ అహ్మద్, కడార్ల నాగరాజు, శివరాజ్, కోట సమ్మయ్య,మోతే సాంబయ్య, సమ్మయ్య,మహేష్ రెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# లారీ డ్రైవర్ల కు అవగాహన

**మహాదేవపురం నవంబర్ 19 ( డి డి 9 వార్త ) భూపాల పల్లి జిల్లా**
మహాదేవ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పలు ఇసుక రీచుల వద్ద లారీల డ్రైవర్లకు ఎస్ఐ పవన్ కుమార్ బుధవారం నాడు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో జరిగిన లారీ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యం సేవించి వాహ నాలు నడపకూడదని , అతి వేగంగా వాహనం నడపకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు.

## ఖనిలో దారి మైసమ్మ గుళ్లను కూల్చివేసిన అధికారుల పై

# కేసులు పెట్టాలని హైకోర్టు లో మద్దెల దినేష్

- **అధికార యంత్రాంగం పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హైకోర్ట్.**




**డిడి9వార్త/రామగుండం నవంబర్ 19:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు దారి మైసమ్మ గుళ్ల కూల్చివేత పై హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు అయిందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన అర్ధరాత్రి దొంగల్లా గా గోదావరిఖనిలో రోడ్లకు అడ్డంగా దారి మైసమ్మ గుళ్ళు ఉన్నాయని, జి.ఓ మరియు సుప్రీం కోర్ట్ ఆర్డర్ ప్రకారమే చేశామని, తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ అతి ఉత్సాహంగా అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందితో జేసీబీ లు ఇతర యంత్రాలతో కూల్చివేసారని, స్థానిక ప్రజలు ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో కొలిచే దారి మైసమ్మ గుళ్ళను పూజిస్తూ సుమారు 30 నుండి 35 ఏళ్ల క్రితం నిర్మిస్తే వాటిని సునాయసంగా కూల్చివేయడం దుర్మార్గపు చర్య అని, మున్సిపల్ అధికారుల పై పోలీస్ యంత్రాంగంకు ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో, సామాన్య ప్రజానీకానికి ఒక చట్టం,అధికార యంత్రాంగానికి మరో చట్టమా అని రామగుండం నగర పాలక సంస్థ అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్ట్ లో పిటిషన్ ధఖాలు డబ్ల్యూ పి.నే.35220 /2025 చేయడం జరిగిందని పిటిషనర్ మద్దెల దినేష్ తెలిపారు. హైకోర్ట్ లో గుళ్ల కూల్చివేత పై నేడు విచారణ జరుగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ హాజరై తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం మరియు హైకోర్ట్ ను పక్క దారి పట్టించే ప్రయత్నం చేయగా కోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా తమ తప్పును తెల్సుకొని అధికార యంత్రాంగమే కూల్చివేశారని కోర్టులో ఒప్పుకున్నారని నగర పాలక సంస్థ అధికారులు తప్పుడు జి.ఓ లు చూపిస్తూ, కేవలం దారికి అడ్డంగా ఉన్న 15 గుళ్ళు మాత్రమే తొలగించామని హైకోర్ట్ తెలిపారని పేర్కొన్నారు.అసలు గుళ్ల కూల్చివేత పై ముందుగా ప్రజలకు చెప్పాల్సిన అవసరం? లేదా అని ప్రజల అనుమతి తీసుకున్నారా? అని హైకోర్ట్ మున్సిపల్ అధికారులను ప్రశ్నించగా అధికారులు వేరే చోట గుళ్ల నిర్మాణం కోరుకు భూమి కేటాయించిన అని చెప్పగా, భూమి అలాట్ మెంట్ లెటర్ ఏది అడగగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా మౌనం వహించారని పేర్కొన్నారు.మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ మరియు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పేర్లను పిటిషన్ తొలగించాలని కొరగా హై కోర్ట్ నిరకరించిందని, కౌంటర్ ధఖాలు చేసాక అధికారుల పాత్ర లేకపోతే వారి పేర్లను అప్పుడు తొలగించడానికి విచారణ చెప్పాడుతామని కోర్ట్ తెలిపింది. కోర్ట్ రెండు వారాలు గడువు ఇస్తూ గుళ్లను ఎందుకు కూల్చారో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని ఆదేశించిందని, ఇట్టి విషయం పై పోలీస్ డిపార్ట్మెంట్ విచారణ చేసి డీటెయిల్డ్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయమని మరియు జిల్లా కలెక్టర్ ని ప్రత్యేక కౌంటర్ పిటిషన్ దాఖలు చేయమని హైకోర్టు ఆదేశాలు జారి చేసిందని మద్దెల దినేష్ తెలిపారు. పిటిషనర్ తరుపున వాదించిన సీనియర్ కౌన్సిల్ ఏ. రవీందర్ రెడ్డి, అడ్వకేట్ సావన్ చక్రవర్తి,పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

- **అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి.**

**మణుగూరు.నవంబర్19 DD9 వార్త :**
బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు మండల, మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంటలకు వెంటనే మరమ్మత్తులు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ తరపున మండల ప్రజాపరిషత్ అధికారి పల్నాటి. వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.





# మట్టి ... ఇంటికి .... పుట్ట

- **మృతుని కుటుంబానికి ఓదార్పు**
- **సరిహద్దు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన**

**పలిమెల నవంబర్ 19 ( డిడి 9వార్త)**

సాధారణంగా ఓ రాజకీయ నాయకుడు తమ కార్యకర్త, నాయకుడి ఇంట్లో జరిగే శుభ, అశుభ కార్యాల్లో పాల్గొనడం సహజం, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఓ సాధారణ వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి దశదిన కర్మకు వందల కిలోమీటర్లు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పలిమెల మండలం బూర్గుగూడెంకు చెందిన మట్టి శ్రావణ్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందగా . ఆయన దశదిన కర్మ బుధవారం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మృతుని ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ముందుగా మృతుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, శ్రీపతి బాబు, జవ్వాజి తిరుపతి, అలీమ్ ఖాన్, మహిళా నాయకురాలు కేదారి గీత, తదితరులు ఉన్నారు.




## సిసిఐ నిబంధనలు సడలించి, తేమతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి: సిపిఎం డిమాండ్

**భద్రాచలం నవంబర్ 18 ( డిడి9 వార్త )**

కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన కఠిన నిబంధనలను తక్షణమే సడలించి, పత్తి రైతుల నుంచి తేమ శాతంతో సంబంధం లేకుండా పూర్తి స్థాయిలో పత్తిని కొనుగోలు చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను సిసిఐ నిబంధనలు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిసాన్ యాప్‌లో రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేయటం, ఎకరాకు కేవలం ఏడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడం వంటి నిబంధనలపై ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. ముఖ్యంగా, పత్తి తేమ 8% ఉంటేనే గిట్టుబాటు ధర కల్పిస్తామనడం సరైన విధానం కాదని ఆయన విమర్శించారు. దీని ఫలితంగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి, రైతులపై ఆంక్షలు పెడుతూ రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని దుయ్యబట్టారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, సిసిఐ నిబంధనలు సడలించి, తేమశాతంతో సంబంధం లేకుండా పత్తికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు ఐటీడీఏ పీవో బి. రాహుల్ హెచ్చరిక

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలతో ప్రత్యేక సమావేశం.**
- **'ఉద్దీపకం', కెరీర్ గైడెన్స్ అమలుపై దృష్టి పెట్టాలి.**



**భద్రాచలం, నవంబర్ 18 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్ల పనితీరు మెరుగుపరచడంలో నిర్లక్ష్యం వహించే ప్రధానోపాధ్యాయులు లు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) బి. రాహుల్ హెచ్చరించారు. రాష్ట్ర మంత్రులు, కమిషనర్లు, ఇతర ప్రముఖుల పర్యటనల్లో ఈ సంస్థలను తప్పనిసరిగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో, ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించేలా హెచ్ఎంలు చూడాలని ఆయన ఆదేశించారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాల సమావేశం హాలులో ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలతో పాఠశాలల పనితీరు, నిర్వహణపై పీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్లక్ష్యంపై ఆగ్రహం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 'ఉద్దీపకం' కార్యక్రమం, కెరీర్ గైడెన్స్ నిర్వహణను సరిగా అమలు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని పీవో రాహుల్ తెలిపారు. హెచ్ఎంలు తమ పనితీరును మెరుగుపరుచుకొని, ఈ కార్యక్రమాలను, అలాగే వర్క్‌బుక్‌ల వినియోగాన్ని, రాత్రిపూట స్టడీ అవర్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

**సెలవుల్లో పర్యవేక్షణ లేకపోతే కఠిన చర్యలు--**

సెలవు రోజుల్లో కూడా ఉపాధ్యాయులు సంస్థల్లో ఉండటం లేదని, విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు బయటికి పంపిస్తున్నారని కథనాలు వస్తున్నాయని, ఇకపై ఇలాంటి నిర్లక్ష్యంపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**- నిర్వహణలో లోపాలు**

హెచ్ఎం అనుమతి లేకుండా ఎస్జీటీలు సెలవులు పెట్టకూడదని, ప్రతి పాఠశాలలో టాయిలెట్లు, వాష్‌రూమ్స్‌ను శుభ్రంగా ఉంచాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. హెచ్ఎంలు తమ పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు.

**కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

ప్రతి రెండవ, నాలుగవ శుక్రవారం కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు వారి పరిధిలోని అధికారుల అనుభవాలు తెలిసేలా చూడాలని పీవో ఆదేశించారు.

**- సైన్స్ ఎగ్జిబిషన్ --**

ఈ నెల 25, 26, 27 తేదీలలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, హెచ్ఎంలు విద్యార్థులను గుర్తించి వివరాలు సేకరించాలని సూచించారు.

**పదో తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

పదో తరగతి పరీక్షల కోసం ఇప్పటి నుంచే వంద రోజుల ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన పాఠశాలలపై, ఆ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్జీటీలు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని కోరారు.

**- క్రీడల ప్రోత్సాహం**

క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి వివరాలు అందజేయాలని, త్వరలో కొన్ని ఇన్స్టిట్యూషన్లకు క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే, త్వరలో ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లలో పనిచేస్తున్న హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించడానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్ సహా ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

**మంగపేట నవంబర్ 19డీడీ9వార్త**

మంగపేట మండలం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇంటెక్ వెల్ సమీపంలోని గోదావరి ఒడ్డున వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. కమలాపురం వద్ద ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన ఈ వనభోజన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ఆర్య వైశ్య నాయకులు, మహిళా మణులు, యువత, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొంది ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వైకుంఠం అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి జిల్లా నాయకులు సిద్ధంశెట్టి లక్ష్మణరావు మండల అధ్యక్షులు సిద్ధంశెట్టి సిద్ధంశెట్టి కనకారావు కార్యదర్శి సిద్ధంశెట్టి అనంతుల రవి ఖజాంచీ అనంతులసింగిరికొండ శ్రీను తో పాటు అనేక మంది ఆర్య వైశ్య నాయకులు, మహిళా మణులు పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన సభ్యులు ఆటపాటలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సలహాదారులు నేరెళ్ల బతకయ్య, నేరెళ్ల



నరసయ్య, శ్రీనివాస్ రాజు వారి హాజరుతో వేడుక మరింత వైభవంగా మారింది. వనభోజనాలు సాన్నిహిత్యం, ఐకమత్యానికి నిదర్శనంగా నిలిచాయి

# సీనియర్ పాత్రికేయుడు, ఫోటోగ్రాఫర్ అకస్మిక మృతి

- **నివాళులు అర్పించిన జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్ లు**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ మాజీ దినపత్రిక పాత్రికేయుడు సీనియర్ ఫోటోగ్రాఫర్ మోడేం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ మండలానికి సుమారు 15 సంవత్సరాలు పాటు ప్రముఖ దినపత్రికలో పాత్రికేయుడుగా పనిచేసి అందరి మనల్ని పొందాడు .అంతేకాకుండా మంచి ఫోటోగ్రాఫర్ గా తన జీవన శైలిని కొనసాగుచుండగా ప్రతి సంవత్సరం అత్యాధునికమైన పరికరాలు మార్చడం వల్ల పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు ఏర్పడ్డాయి, గత్యంతరం లేక తన కుటుంబం హైదరాబాద్ కు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 12 గంటల సమయం లో ఆకస్మికంగా వెంకన్నకు గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించాడు. కుటుంబ పెద్ద అయిన వెంకన్న చనిపోవడంతో కుటుంబంతో పాటు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు. వెంకన్న మరణ వార్త తెలుసుకున్న ప్రముఖ జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు భౌతిక దేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు. వెంకన్నతో తమకున్న అనుబంధాన్ని చర్చించుకున్నారు, కాగా ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు వెంకన్న కుటుంబానికి యూనియన్ పరంగా వచ్చే 60 వేల రూపాయల చెక్కును అందించారు, ఇంకా రావలసిన మొత్తాన్ని త్వరలోనే అందిస్తామని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారు కోరారు. వెంకన్న భౌతిక దేహాన్ని పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, దూడబోయిన రాకేష్, పిల్లలమర్రి రాము, దేశిని మహేందర్, వినీల్, భానోత్ యోగి, వేముల సతీష్ గౌడ్, బాలాజీ రవి, తదితరులు నివాళులు అర్పించారు.





# భద్రాద్రి రామయ్యకు రూ.1.61 కోట్ల హుండీ ఆదాయం

- **స్వామి వారిని దర్శించుకున్న జైళ్ల శాఖ డీజీ స్వాతి లక్రా**
- **రామయ్యకు ప్రత్యేక అభిషేకం**

**భద్రాచలం, నవంబర్ 19 (డిడి 9 వార్త )**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం హుండీ లెక్కింపులో రూ.1,61,02,694 ఆదాయం లభించింది. ఆలయ ఆవరణలోని చిత్రకూట మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో రూ1,61,02.694 నగదు, 141 గ్రాములు బంగారం, 850 గ్రాముల వెండి లభించింది. లెక్కింపు అనంతరం నగదును బ్యాంకు అధికారులకు అందజేశారు. కాగా హుండీ లెక్కింపు చివరగా సెప్టెంబరు 10న నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు దేవస్థానం ఈవో దామోదర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించగా ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీరామకృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న జైళ్లశాఖ డీజీ**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ స్వాతి లక్రా దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారంను పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకం నిర్వహించగా అనంతరం స్వామి వారి నిత్యకల్యాణం నిర్వహించారు.

# హలో మాల – చలో ఢిల్లీ



- **రాజ్యాంగ హక్కుల సాధన దళిత ఐక్య సభ విజయవంతం చేద్దాం**
- **జాతీయ మాల మహానాడు మంగపేట మండల అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్**

**మంగపేట నవంబర్ 19డీడీ 9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలో రాజ్యాంగ హక్కుల సాధన కోసం వచ్చే నవంబర్ 26న జరగనున్న “హలో మాల చలో ఢిల్లీ” కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పెల్లి సుధాకర్, రాష్ట్ర పోలీబ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షుడు కర్రి శ్యాంబాబు సమక్షంలో రాజుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ జీవో నెం. 99 పోస్టింగ్ విధానాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ఉందంటూ పునఃసమీక్ష చేయాలని,ఎస్సీ రిజర్వేషన్‌ను 15% నుంచి 20% కి పెంచాలని, కొత్త పార్లమెంట్ భవనానికి డా. బీ.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని, దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని 41 సి ఆర్ పి సి సెక్షన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి 12 ప్రధాన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రి శ్రీను, మండల నాయకులు బియ్యం శ్రీను, లకుమల్ల వెంకటకృష్ణ, గంధం కిషోర్, తంబీ దాసరి శ్రీను, జానపద శేఖర్, చెట్టుపల్లి చంటి, సుబ్బారావు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న మాల సోదరులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవ బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి

- **21న ఇల్లందులో ప్రవేశం ..... 22 న భద్రాచలం లో ముగింపు**
- **వెయ్యి మందితో ర్యాలీ, బహిరంగ సభ**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**భద్రాచలం, నవంబర్ 19 డిడి9 వార్త**



సిపిఐ శతాబ్ది ఉత్సవ బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని, ఇల్లందు పట్టణములో భారీ ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. అక్కడనుండి టేకులపల్లి మీదుగా పాల్వంచకి ప్రవేశించే బస్సు జాతకు ఘన స్వాగతం పలుకుతారని, పాల్వంచలో ర్యాలీ అనంతరం సభ నిర్వహించి అక్కడనుండి బూర్గంపాడు మండలంలోకి ప్రవేశించిన అనంతరం ఐటిసి పిఎస్పీడీ అతిథి గృహంలో బస చేస్తారని అన్నారు. 22వ తేదీ సారపాక నుంచి బస్సు జాత ప్రారంభమవుతుందని సారపాక సెంటర్లో వందలాదిమందితో ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. గోదావరి బ్రిడ్జి మీదుగా భద్రాచలం చేరుకునే జాతకు పట్టణ ప్రవేశద్వారం వద్ద సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఆహ్వానిస్తారని చెప్పారు. అక్కడనుండి పట్టణమంతా కలియ తిరుగుతూ వందలాది మోటార్ సైకిళ్లతో భద్రాచల పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ జరుగుతుందని అనంతరం అంబేద్కర్ సెంటర్లోని విప్లవ వీరుల విగ్రహాల వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు పాటుపడాలని తెలిపారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందంటూ అవాకులు చావాకులు పేలే వాళ్లనోళ్లు మూతపడే విధంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జరగుతున్నయని, వందేళ్ళ పార్టీ చరిత్ర ఉద్యమాలు త్యాగాలను ఇంటింటికి చేరవేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. డిసెంబర్ 26న శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం కేంద్రంగా ఐదు లక్షల మందితో కనివిని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతదేశ స్వతంత్రాన్ని కంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ మరో 100 కూడా ప్రజల్లో మనగలదని చెప్పారు. ఎర్ర జెండాను అంతమొందించాలని ఎందరో కుటిలో ప్రయత్నాలు చేశారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పు శెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర రావు, జిల్లా సమితి సభ్యులు రామిరెడ్డి సబ్బా నాగేశ్వరరావు పేరాల శ్రీనివాస్ సాధనపల్లి సతీష్ నిమ్మల రాంబాబు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్స్ —— మహిళ భద్రతకు ఆపన్న హస్తం

- **గౌతమి ఐటీఐ కాలేజీలో అవగాహన కార్యక్రమం**

**పెద్దపెల్లి, నవంబర్ 19(డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో గోదావరిఖని శ్రీనగర్ కాలనీలోని గౌతమి ఐటీఐ కాలేజీలో శనివారం మహిళ భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ లావణ్య విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. పబ్లిక్ ప్లేసుల్లో షీ టీమ్ గస్తీ, మొబైల్ పేట్రోలింగ్‌తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందిస్తున్నామని ఆమె తెలిపారు. వేధింపులు ఎదురైనా భయపడకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ 6303923700లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. సైబర్ మోసాలు, లోన్ యాప్‌లకు జోలికి వెళ్లొద్దని, మోసాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో షీటీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాచలం రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి ఎంపీడీవోకు బీఆర్ఎస్ వినతి

**భద్రాచలం నవంబర్ 19 డిడి9 వార్త**

భద్రాచలం మండలంలో ప్రధాన రహదారులపై నిత్యం వందలాదిగా వాహనాలు అలాగే ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్ల ధ్వంసం అవుతున్నాయని, పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు నిత్యం వేలాది వాహనాలు కళాశాల పాఠశాల విద్యార్థులు వెళ్లే ప్రధాన రహదారి గుంటలమయంగా మరి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని. ఐటీడీఏ రోడ్డు తక్షణం మరమ్మతులు చేయాలని భద్రాచలం మండల పరిధిలోని గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలని మీద డిమాండ్ల పరిష్కారం కొరకు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ నరసింహులు, బాసిపోయిన మోహన్ రావు, కొలిపాక శివ తదితరులు ఉన్నారు

